www.vishalabharati.com
epaper:vishalabharati.com
ఆదివారం, హైదరాబాద్
08 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- నిరవధిక సమ్మెలో భాగంగా ఖాళీలో ప్లేట్లతో నిరసన తెలియజేసిన కార్మికులు
- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్

5





## పట్టుబట్టి కొలువు కొట్టి

తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక బోర్డు కానిస్టేబుల్ తుది ఫలితాల్లో నియోజకవర్గంలోని కేశంపేట మండలానికి చెందిన విద్యార్థులు సత్తాచాటారు.

2



## 'గిరిజన నాయకులు కల్యాణ్‌నాయక్‌పై దాడి హేయం'

తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రమావత్ కల్యాణ్‌నాయక్‌పై దాడిని గిరిజన నాయకులు ఖండించారు.

2



## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- గడప గడపకు రఘున్న కార్యక్రమంలో ఆరు సంక్షేమ పథకాల ప్రచారం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్

5



## దళితుల ఆర్థిక అభ్యున్నతికే

# దళిత బంధు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు-విశాలభారతి :** దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు, రామచంద్రపురం డివిజన్ల పరిధిలోని ఇద్దరు లబ్ధిదారులకు దళిత బంధు ద్వారా మంజూరైన వాహనాలను శనివారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి వారి జీవితాల్లో నవ శకానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.

ఒక్కో యూనిట్ కి 10 లక్షల రూపాయలు కేటాయించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. విడతల వారీగా అర్హులైన దళితులందరికీ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, గోవింద్, యాదయ్య, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



## 'అభివృద్ధి పనులు వేగవంతం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల అభివృద్ధికి నిధులు కేటాయించామని, పనులు శరవేగంగా సాగుతున్నాయని చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి అన్నారు. 21వ వార్డు పరిధి సూరజ్‌నగర్‌లో రూ.20లక్షలతో సీసీ రోడ్లు, పాటిగూడలో రూ.14లక్షలతో సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ కుంట ఉదయశ్రీగోపాల్‌రెడ్డితో కలిసి అనురాధ రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుర్కయంజాల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. అన్నివార్డులు, నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్య క్రమంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, సీసీ రోడ్ల పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్, పలు కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అబద్దాల అధికారపార్టీలకు

# ఇకకాలం చెల్లింది

పేదల పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి రానుంది.
మన అందరి కష్టాలు తీరనున్నాయి.
టిపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.

2



vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
02
ఆదివారం,
8 అక్టోబర్ 2023
హైదరాబాద్




# పార్కులతో ఆహ్లాదం..ఓపెన్ జిమ్లతో ఆరోగ్యం

- **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి**
- **సాయి భగవాన్ కాలనీలో పార్కు, ఓపెన్ జిమ్ ప్రారంభం**

పటాన్ చెరు(అమీన్ పూర్) విశాలభారతి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పర్కులు, ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్లను ఏర్పాటు చేస్తున్నట్టు అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు సాయి భగవాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్క్, ఓపెన్ జిమ్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పాండురంగ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. స్థానిక శాసనసభలు గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అనిరుద్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజ్, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# పట్టుబట్టి ... కొలువు కొట్టి

**కలలను సాకారం చేసుకున్న పేదింటి కుసుమాలు.**



**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర పోలీసు నియామక బోర్డు కానిస్టేబుల్ తుది ఫలితాల్లో నియోజకవర్గంలోని కేశంపేట మండలానికి చెందిన విద్యార్థులు సత్తాచాటారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలన్న కసితో పట్టుబట్టి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. ఇంటిని వదిలి.. కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకొని కొందరు, ఇంటి వద్దే కష్టపడి చదివి పేదింటికి చెందిన కుసుమాలు తమ కలలను సాకారం చేసుకున్నారు.తల్లిదండ్రులు, కుటుంబసభ్యులలో ఆనందాన్ని నింపారు.మండలంలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన సొప్పరి లక్ష్మయ్య,హేమలతల కుమార్తె సొప్పరి శిరీష కానిస్టేబుల్ గా ఎంపికైంది. గ్రామంలోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మొదటి అమ్మాయి కావడం విశేషం. అలాగే లింగంధన గ్రామానికి చెందిన నాగిళ్ళ నరసింహ కుమార్తె నాగిళ్ల మౌనిక, నెల్లికంటి అంజయ్య కుమారుడు నెల్లికంటి కుమార్ లు, అలాగే చౌలపల్లి గ్రామానికి చెందిన సాటు శ్రీనివాస్ లు పోలీస్ కానిస్టేబుల్ లు గా ఎంపిక అయ్యారు.వీరందరు నిరుపేద కుటుంబంలో జన్మించిన జాబ్ సాధించాలనే సంకల్పంతో ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించారు. దీంతో ఆయా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# తెలంగాణ వస్తే ఆగమైతదన్నారువారే ఆగమయిండ్రు

- **తెలంగాణ మాత్రం దేశానికే ఆదర్శంగా మారింది.**
- **షాద్నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్, విశాలభారతి:** తెలంగాణ వస్తే ఆగమైతదన్నారు. తెలంగాణ వాళ్ళకు పాలించడం చేతకాదన్నారు.కాని ఎగతాళి చేసిన వారే ఇప్పుడు రాజకీయంగా ఆగమయింద్రని,తెలంగాణ మాత్రం దేశానికే ఆదర్శంగా మారిందని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో, కేశంపేట మండలపరిధిలోని లేమామిడి, నిర్దవెల్లి, కాకునూరు, కొండారెడ్డిపల్లి, పాపిరెడ్డి గూడ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.కొండారెడ్డిపల్లి గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ రాష్ట్రం మారిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికత రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్ గా మార్చిందన్నారు. గతంలో కరెంట్ కోతలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రస్తుతం రాష్ట్రంలో 24గంటల కరెంట్ తో రైతులకు వ్యవసాయం పండుగగా మారిందన్నారు.సంక్షేమ కార్యక్రమాలలో తెలంగాణకు సాటి గాని, పోటీగాని ఎవరు లేరని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచేలా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాబోయే ఎన్నికల్లో మళ్ళీ అండగా నిలుద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మినారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్ లు శ్రీశైలం గౌడ్, బద్క పార్వతమ్మవెంకటయ్య, జి.లక్ష్మమ్మ, పల్లె స్వాతిబాలీశ్వర్, నిదురం కృష్ణయ్య,వెంకట్ రెడ్డి, తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, దిద్దెల లక్ష్మమ్మ లక్ష్మయ్య, రమాదేవికోటేశ్వర్, నాయకులు శేఖర్ పంతులు, గోగు వెంకటనారాయణ రెడ్డి, అంజిరెడ్డి, వెంకన్నయాదవ్, భూపాల్ రెడ్డి, పల్లాటి కృష్ణయ్య, తోట వెంకటేష్, కానం ప్రేమ్ కుమార్ గౌడ్,రమేష్ యాదవ్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# 'గిరిజన నాయకులు కల్యాణ్‌నాయక్‌పై దాడి హేయం'



**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రమావత్ కల్యాణ్‌నాయక్‌పై దాడిని గిరిజన నాయకులు ఖండించారు. కల్యాణ్‌నాయక్‌పై చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ హరితాధన్‌రాజ్‌గౌడ్ దాడి చేశారంటూ తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. అనురాధ రాంరెడ్డి, హరితాధన్‌రాజ్‌గౌడ్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా కల్యాణ్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకవర్గం కమీషన్ల కోసమే పనిచేస్తోందని మండిపడ్డారు. గిరిజన కౌన్సిలర్ అయిన తన వార్డుకు వచ్చి దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డికి వసూళ్లపై ఉన్న సోయి... అభివృద్ధి చేయడంపైన లేదని మండిపడ్డారు. మరోసారి దాడులకు దిగితే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, ఖబడ్దార్ అని హెచ్చరించారు.



# అబద్ధాల అధికారపార్టీలకు ఇకకాలం చెల్లింది

- **పేదల పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి రానుంది.**
- **మన అందరి కష్టాలు తీరనున్నాయి.**
- **టిపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.**

**షాద్‌నగర్,విశాలభారతి:** మోసపూరిత,అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి రైతులను, పేదలను, ఇబ్బంది పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇక కాలం చెల్లిందని, పేదల పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి రానుందని, ఇక మన అందరి కష్టాలు తీరనున్నాయని టిపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ పిప్పల్ల రాములు, వార్డు సభ్యులు కమ్మరి విష్ణు,జింకుంట్ల కృష్ణ,బేరి సురేందర్, సూరమోని శంకరయ్యలు, నాయకులు తిరుపతయ్య,సురమోని వెంకటేష్,వడ్ల చంద్రమౌళి,సురమోని విష్ణు,సురమోని మహేష్, రామయ్య, డీలర్ యాదయ్య, మాసారం కృష్ణ లు వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి వారిని శంకర్ పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో వున్న బిఆర్ఎస్ లు ప్రజా వ్యతిరేకపాలన అందిస్తున్నాయని, మాట ఇచ్చిమోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రానుందన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరీ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల ఇంటింటి ప్రచారంతో ప్రజల గుండె తలుపు తట్టామని,ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ,ఆరు గ్యారెంటీలను అమలు చేయడం పక్కా అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ సర్పంచ్ కృష్ణవేణివెంకటేష్, అనుమగల్ల రమేష్, అర్జున్ లక్ష్మణ్, శ్రీనాథ్, బాలరాజ్, మల్లారెడ్డి, బాలకృష్ణ, సాయితేజ, శ్రవణ్, శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# నేటి ముదిరాజుల ఆత్మ గౌరవం సభను జయప్రదం చేయండి

**లక్ష్మీ గారి ఆంజనేయులు**

**సికింద్రాబాద్,విశాలభారతి:** హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ ముదిరాజ్ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగే ముదిరాజుల ఆత్మగౌరవ సభను జయప్రదం చెయ్యాలని, ముదిరాజ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ గారి ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట అయిన సభ పోస్టర్స్ ను విడుదల చేశారు. రాష్టంలోని ప్రతి ఇంటి నుంచి ప్రతి కుటుంబం నుంచి భారీ ఎత్తున జాతి అభివృద్ధి కోసం జాతి జాగృతి కోసం జాతి చైతన్యం కోసం,పిలిస్తే కాదు తెలిస్తే రావాలని అన్నారు. ముదిరాజ్ ఆత్మగౌరవ పోరాటాన్ని ముదిరాజ్ లకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ సమస్యలు పరిష్కరించాలని బి సి ఏ అమలు చేయాలని, మత్స్యకారులకు రక్షణ చట్టం తీసుకురావాలి 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలి, పదివేల కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, జీవో నెంబర్ 15 అమలుపరచాలని డిమాండ్ చేశారు. సంఘాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అందరూ ఒకే వేదిక పైకి వచ్చి గర్జించి ముదిరాజ్ ఐక్యత సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమ్సేన్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, జగదీష్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, జానకి రామ్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, బోయిన ప్రదీప్ ముదిరాజ్, సుభాష్, ముదిరాజ్ ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





# అభివృద్ధిలో ఆదర్శం రుద్రారం గ్రామం

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**పటాన్ చెరువిశాలభారతి:** గత పాలకుల హయాంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అవినీతికి చిరునామాగా నిలిస్తే నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పథకం పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో 5 కోట్ల 7} లక్షల రూపాయల అంచనా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన..ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పేదవాడి సంక్షేమం పట్ల మొసలి కన్నీరు కారుస్తూ, తెలంగాణలో అమలు కాని హామీలు కుప్పిస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రుద్రారం గ్రామం నుండి గీతం యూనివర్సిటీ వరకు రెండు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, మహిళా సమాఖ్య భవనం, మార్కెట్ యార్డ్, సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకస్థాపన చేసి పోచారం గ్రామ పరిధిలోని గణపతి గూడెంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సర్పంచులు సుధీర్ రెడ్డి, జగన్, ఎంపీటీసీ మన్నే రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని పరామర్శించిన

**నేపాల్ దేశం మదేశ్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సరోజ్ కుమార్ యాదవ్**

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కుమారుడు శ్రీ గూడెం విష్ణువర్ధన్ రెడ్డి అకాల మరణం పట్ల నేపాల్ దేశంలోని మదేశ ప్రదేశ్ ముఖ్యమంత్రి సరోజ్ కుమార్ యాదవ్ శనివారం పరామర్శించారు. పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే జిఎంఆర్ నివాసంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసి పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఇంటింటికి మిషన్ భగీరథ నీరు అందిస్తున్నాం



**అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ టీపీఆర్**

**పటాన్ చెరు విశాలభారతి:** మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 7వ వార్డ్ మారుతి హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించే కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బిజిలి రాజు, హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం నారాయణ, డీజీఎం చంద్రశేఖర్, ఏఈ అమీరుద్దీన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, చౌటకూరి మైపాల్ రెడ్డి, చౌటకూరి సురేందర్ రెడ్డి, ఆంజనేయులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ భవనం నిర్మాణానికి..

# కాంగ్రెస్ నేత 'కాట' రూ.లక్ష విరాళం

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు మండలం బచ్చుగూడ గ్రామంలో ముదిరాజ్ భవనం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. శనివారం తన నివాసంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులకు ఆయన విరాళాన్ని అందించారు ఈ కార్యక్రమంలో భుజంగా రెడ్డి, కె నారాయణ, లింగమయ్య, కె నాగరాజు, భానుప్రసాద్, శ్రీకాంత్, నాగరాజు, శ్రీశైలం, రాము, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలి

**ఓయూ కాంట్రాక్టు అధ్యాపకులు పూజలు**

**సికింద్రాబాద్, విశాలభారతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీలో ని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో తెలంగాణ అల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ నాయకులు శనివారం రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కెసిఆర్ త్వరగా కోలుకొని రెగ్యులరైజేషన్ ఫైల్ పై సంతకం చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ కాంట్రాక్టు ఆధ్యాపకులకు ఇచ్చిన రెగ్యులరైజ్ హామీ ని తప్పకుండ నెరవేరుస్తాడనే గట్టి నమ్మకం తమకుఉందన్నారు.ఈకార్యక్రమంలో టీచర్స్ జేఏసీ నాయకులు డాక్టర్ ఎం రామేశ్వర్ రావు, డా.పల్లా రేష్మారెడ్డి,డా. జి వెంకటేశ్వర్లు, డా. వెంకటేష్, డాక్టర్ అజయ్ కుమార్, రాజు,వెంకటేష్ కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
ఆదివారం, 8 అక్టోబర్ 2023
హైదరాబాద్

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- గడప గడపకు రఘున్న కార్యక్రమంలో ఆరు సంక్షేమ పథకాల ప్రచారం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రఘునాథ్ యాదవ్ అన్నారు.శనివారం మీరు అనుకుంటే ఏదైనా సాధ్యమని, ఎందరికో అధికారం ఇచ్చారని మరెందరిదో అధికారానికి దూరం చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలనీ వారి ఆశీస్సులు ఉంటే ఏదైనా సాధ్య మేనని రఘునాథ్ యాదవ్ అన్నారు.శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మీ సేవా రోడ్డు, చిరంజీవి నగర్,టీఎన్ నగర్ కాలనీల ల్లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రచారం చేశారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో ఇటీవల భారీగా ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో వచ్చి చేరుతున్నారని తెలిపారు.కచ్చితంగా రానున్న ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీని శేరిలింగంపల్లి నియోజకవర్గం లో,రాష్ట్రంలో అధికారంలోకి రాయవడం ఖాయమన్నారు. ప్రజల ఓట్లతో గెలుపొంది ఆ తర్వాత ముఖం చాటేసిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను, నాయకులను నియోజకవర్గం, డివిజన్,బస్తీ,కాలనీ లల్లోకి రాకుండా అడ్డుకోవాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటూ తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు,బస్తీ,కాలనీ వాసులు,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు ముదిరాజ్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలి

- నియోజకవర్గ ప్రజలను కోరిన ఎన్ఎంఆర్ యువసేన
- బొంతపల్లి నుంచి యాదగిరి గుట్ట వరకు పాదయాత్ర



**పటాన్ చెరువిశాలభారతి:** వచ్చే ఎన్నికల్లో నీలం మధు ముదిరాజ్ భారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో బొంతపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర చేపట్టారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి హనుమాన్ దేవాలయం నుండి ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు వినయ్, శంకర్, మల్లేష్, ప్రవీణ్, కిరణ్, ప్రశాంత్ శనివారం యాదగిరిగుట్టకు కాలినడకన బయలుదేరారు. ప్రజా సేవకులు నీలం మధు ముదిరాజ్ ను గెలిపించేందుకు అందరు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ముదిరాజ్ లను ఒకే తాటిపైకి తీసుకువచ్చిన ఘనత నీలం మధు ముదిరాజ్ కి దక్కిందన్నారు. సబ్బండ వర్గాల మద్దతుతో ఆయన ముందుకు వస్తున్నారని చెప్పారు. అధికారం కోసం కాదని సేవ చేసే అవకాశం కోసమని వారు తెలిపారు. అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో నీలం మధు ముదిరాజ్ ను ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.






# సి ఎఫ్ ఆర్డీ ఆధ్వర్యంలో రీసెర్చ్ టెక్నిక్స్‌పై రెండవ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్

**సికింద్రాబాద్, విశాలభారతి:** తక్కువ ధరతో ప్రపంచ స్థాయి శాస్త్రీయ పరికరాలను బహిర్గతం చేయడం సుసంపన్నమైన అనుభవం" అని సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (CFRD) నిర్వహించిన రెండవ "ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ఆన్ రీసెర్చ్ టెక్నిక్‌ల" ముగింపు సెషన్‌లో పాల్గొన్న పలువురు అతిధులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగాముఖ్యఅతిథిగా హాజరైన ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. శ్రీరామ్‌వెంకటేష్ యువతీయువకులకు పిలుపునిచ్చి ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. సిఎఫ్ఆర్డి డైరెక్టర్ ప్రొ. బి. సందీప్త మాట్లాడుతూ. ఆర్జించిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మరియు శాస్త్రీయ పరిణామాలను నిరంతరం అప్‌డేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. సైన్స్‌లో ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్‌లో అపూర్వమైన మార్పులు వస్తున్న నేపథ్యంలో ఇది చాలా కీలకమన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌ను సందర్శించి వారం రోజుల పాటు చేపట్టిన కార్యక్రమాలను ఆమె వివరించారు. ఇటువంటి ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు పాల్గొనేవారి ఉపాధి అవకాశాలు పెంచుతాయని ఆమె అన్నారు. బయోకెమిస్ట్రీ విభాగాధిపతి, కోఆర్డినేటర్ ప్రొ.బి.మంజుల మాట్లాడుతూ. ఆత్మవిశ్వాసం పెంపొందించే అంశాల్లో పూర్తి స్పష్టత ఉండాలని,తమ లక్ష్యాలను సాధించేందుకు ఉత్సాహంగా కృషి చేయాలని కోరారు. ఓయూలోని మైక్రోబయాలజీ విభాగంలో కోఆర్డినేటర్ మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ హమీదా బీ, ఓయూలోని మైక్రోబయాలజీ విభాగంలో జరగబోయే ప్రోగ్రామ్ గురించి, అక్టోబర్ 11న, పోస్ట్ పాండమిక్ దృష్టాంతంపై జరగనున్న జాతీయ సెమినార్ గురించి పాల్గొనేవారికి తెలియజేశారు. వైరస్ పరిశోధన. ఓయూలోని హెచ్‌సీడీసీ కోఆర్డినేటర్ డాక్టర్. పి.మురళీధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కెరీర్ అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు.అనేక మంది అధ్యాపకులు, పీహెచ్డీ,యంఎస్సి, బి ఎస్సి వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం బిఆర్ఎస్ కే సాధ్యం

**పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అభివృద్ధి,సంక్షేమానికి ఏక కాలంలో కృషి చేస్తున్న ఏకైక సర్కార్ తెలంగాణ ప్రభుత్వమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్, అమన్ కాలనీ, ఎం ఏ నగర్, లక్ష్మీ నగర్,టేకు నర్సింహా నగర్ , ప్రశాంత్ నగర్, కేకే ఎనక్లేవ్ కాలనీలో రూ.1 కోటి 96 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్, మంచినీటి పైప్ లైన్,మ్యాన్ హోల్స్ పునరుద్ధరణ నిర్మాణ పనులకు,జలమండలి అధికారులు,మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు ,మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు.అత్యవసరం ఉన్న చోట,నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గాగుర్తించి పనులు పూర్తి చేస్తామన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన మంజీర నీరు అందించడమే ధ్యేయంగా ప్రతి కాలనీ కి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు అందిస్తున్నమని, ఏ చిన్న సమస్యనైనా మా దృష్టికి తెస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దుతమని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యతలో పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం రాజశేఖర్, డిజీఎం నాగప్రియ,మేనేజర్లు సాయిచరిత,మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు తీర్చమంటే ఆశాలపై కేసులు పెడతారా?

- ఆశాలపై కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎత్తివేస్తాం
- ఆశాలకు అండగా ఉంటామన్న వీర్లపల్లిశంకర్.

**షాద్ నగర్,విశాలభారతి:** తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న షాద్ నగర్ నియోజకవర్గ ఆశాలపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సరి కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ అక్రమ కేసులను ఎత్తివేస్తామని టిపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న ఆశాలకు షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికింది. మంత్రి కేటీఆర్ షాద్ నగర్ పర్యటన సందర్భంగా నిరసన తెలిపిన ఆశాలపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని ఆశల సమస్యలు తీర్చకుండా ఇలా దొడ్డిదారిన కేసులు పెట్టి బెదిరిస్తే ఊరుకోమని ఆయన అన్నారు. ఆశాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఫిక్స్‌డ్ వేతనం కావాలి. ఇప్పుడు ఇన్సెంటివ్ రూపంలో ఇస్తున్నారని కనీసం రూ.18వేల జీతం కావాలని ఇన్సూరెన్స్ లేదు.పీఎఫ్ ఇలాంటి సౌకర్యాలు ఏమీ లేవు ఇవన్నీ కల్పించాలనీ అదనంగా చేయించుకున్న పనులకు డబ్బులు చెల్లించలేదని, పెండింగ్‌లో ఉన్న బిల్లులన్ని వెంటనే రిలీజ్ చేయాలని వీర్లపల్లి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com

05

ఆదివారం,
8 అక్టోబర్ 2023
హైదరాబాద్



## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

**బిజెపి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి.**

**షాద్ నగర్,విశాలభారతి:** ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరిస్తే ప్రమాదం నుండి బయటపడవచ్చని బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కేశంపేట మండలం సంతపూర్ గ్రామంలో పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నమో యువ రక్ష అనే నామంతోపాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఉచితంగా అందిస్తున్న హెల్మెట్లను నరేందర్ రెడ్డి యువతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మద్యానికి బానిసలుగా మారి మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ హెల్మెట్లు లేక ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో వారి ప్రాణాలు కాపాడడానికి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని కోరారు. వచ్చి ఎన్నికల్లో సేవ చేసే నాయకుని ఎన్నుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. బూత్ అధ్యక్షులు బి.నరసింహ, మచ్చేందర్, శ్రీను, శివారెడ్డి, విజయ్, వెంకటేష్, కృష్ణయ్య, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- **నిరవధిక సమ్మెలో భాగంగా ఖాళీలో ప్లేట్లతో నిరసన తెలియజేసిన కార్మికులు**
- **సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్**

**మేడ్చల్, విశాలభారతి:** మనది ధనిక రాష్ట్రం. బంగారు తెలంగాణలో నెలకు వెయ్యి రూపాయల జీతం ఇస్తే ఎట్లా బతకాలి కేసీఆర్ అని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెలో భాగంగా శనివారం మేడ్చల్ మండల కార్యాలయం ఆవరణలో ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మధ్యాహ్నం భోజనం పేద పిల్లలకు అందిస్తూ ప్రతినెల బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడవలసి వస్తున్న అప్పు చేసి కూరగాయలు గుడ్లు పెడుతున్నా కార్మికులు ఒక్కొక్క మధ్యాహ్నం భోజన కార్మికులకు 50 వేల నుండి లక్ష రూపాయల వరకు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని జీతాలు పెంచమని అడిగితే పట్టించుకోవడం లేదని సమ్మె వలన పేద పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని దీనిని ప్రభుత్వం అర్థం చేసుకొని కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూరగాయలు గ్యాస్ గుడ్లు ప్రభుత్వమే సప్లై చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సంవత్సరానికి నాణ్యమైన రెండు కాటన్ చీరలు ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించి మధ్యాహ్న భోజన కార్మికులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందజేయాలని పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సిఐటియు నాయకులతో వెంటనే చర్చించి సమస్యను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో



మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షురాలు ప్రేమలత మరియు మండల మధ్యన భోజన కార్మికులు విజయ, భాగ్యమ్మ, పద్మమ్మ శ్యామల నర్సమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మాదాపూర్ డివిజన్ బీజేవైఎం కమిటీ నియామకం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ డివిజన్ బీజేవైఎం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.మాదాపూర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడు ఎర్రగుడ్ల శివ యాదవ్ అధ్యక్షతన కానమేట్ లో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు టివి మధన చారి,రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్, మాదాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ గారు, రంగారెడ్డి జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి,యాదన్న, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి విజయవంతం చేయండి

**ఎక్కలదేవి కొమురయ్య**

**మేడ్చల్ విశాల భారతి:** గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 9న తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని శనివారం మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో జిల్లా కార్యదర్శి ఎక్కల దేవి కొమురయ్య జిల్లా సహాయ కార్యదర్శి బావని వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 75 శాతం సబ్సిడీ గొర్రెల పంపిణీలో అలసత్వంపై నిరసనగా ముట్టడి నిర్వహించడం జరుగుతుందని మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా సుమారు 2350 యూనిట్లు గొర్రెల పంపిణీ చేయవలసి ఉండగా యాదవ కురుమ నేటికీ 1200మందికి మాత్రమే గొర్రెల పంపిణీ పూర్తి చేసారని రాబోయే ఇంకా



1150 మంది లబ్ధిదారులు ఉన్నారని పంపిణీ జరిగిన చోట నాసిరకం ఈతకు పనికిరాని గొర్రెలను అంటగట్టారని అన్నారు. గతంలో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు మునుగోడులో ప్రకటించిన విదంగా రాష్ట్ర వ్యాప్తంగా నగదు బదిలీ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సల్ల పెద్ద కృష్ణ, పింజర్ల గంగారాం, బావని, నర్సింగ్ రావు, వార్డ్ మెంబర్ సల్ల నవనిత, నాగేశ్వర్, సాయినాథ్, మణికాంత్, జిల్లా నాయకులు సల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## కార్యాలయం కోసం స్థలం ఇవ్వండి

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికు ఎల్ఐసి ఏజెంట్ల సంఘం వినతి**

**పటాన్ చెరువిశాలభారతి:** ఎల్ఐసి ఏజెంట్ల సమాఖ్య కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని ఎల్ఐసి ఏజెంట్ల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. శనివారం ఎమ్మెల్యేని కలిసి వారు వినతి పత్రం అందజేశారు. తమ విన్నపాన్ని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ ఏఎల్ఎన్ రెడ్డి, కార్యదర్శి పి. రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారి ఎన్. అశోక్, అమరేందర్ రెడ్డి, డివి. శ్యామ్, రామారావు, దేవుజా, లక్ష్మీనారాయణ, సరస్వతి, మన్నాన్ పాశా, తదితరులు పాల్గొన్నారు

## ఆడపడుచులకు సారే బతుకమ్మ చీర

**బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ శ్రీనివాసరావు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచులకు అందించే కానుక బతుకమ్మ చీర అని హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ లో లబ్ధిదారులకు బతుకమ్మ చీరలను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పర్వదినం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలోని పాలకులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నిర్లక్ష్యానికి గురి చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ లు తెలంగాణ ఆడపడుచులు ఎవరు కూడా నిరుత్సాహపడకుండా అందరూ కొట్టబట్టలు ధరించాలని ఉద్దేశంతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ముఖ్యంగా బతుకమ్మ పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటారని అందుకే తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మను గుర్తించారన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,కాలనీ వాసులు నక్క శ్రీనివాస్,వెంకటయ్య యాదవ్, సత్యనారాయణ,నక్క సురేష్, మహేందర్ రెడ్డి,మహిళ నాయకులు విమల, స్వప్న,దుర్గ,సంధ్య,సుధా, లక్ష్మీ, లావణ్య,కమ్యూనిటీ ఆర్గనైజర్ ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com



ఆదివారం,
8 అక్టోబర్ 2023
హైదరాబాద్





# అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల కక్కుర్తి గౌడవెల్లి గ్రామ ప్రజల పాలిట శాపం

**మేడ్చల్ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపినం, అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రగతి దేశానికి దిక్సూచి వంటి ఊకదంపుడు ఉపన్యాసాలతో అధికార బీఆర్ఎస్ పార్టీ గల్లి స్థాయి నేతల నుండి రాష్ట్ర ప్రభుత్వాదినేతల వరకు చెప్పే మాటలు అన్నీ కూడా ఆచరణలో మొండి శిలాపలకాలు నాసిరకం పనులుగా మిగిలిపోతాయి అని బిజెపి మేడ్చల్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌడవెల్లి నుండి కండ్లకోయ్య వరకు నాలుగు నెలల కింద మంత్రి మల్లారెడ్డి ఆర్భాటంగా ప్రారంభించిన జిల్లా పరిషత్ రోడ్డు అధికారుల



నరేందర్ రెడ్డి బిజేపీ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు

నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల కక్కుర్తి వల్ల నేటికీ పనులు మొదలుకాక వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న రోడ్లు కంకరతేలి ఆ మార్గంలో నిత్యం ప్రయాణించే వాహనదారులకు నరకంగా మారిందని, ఓట్ల కోసం పంచుడు పథకాల కొరకు నిత్యం హడావిడి చేస్తున్న నాయకులు వారికి సహకరిస్తున్న అధికారులు ఇప్పటికైనా అలసత్వాన్ని వీడి సంబంధిత కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించడమో లేదా కాంట్రాక్టర్ ను తొలగించి మరొకరి ద్వారా పనులు పూర్తి చేయడమో చేయాలి అన్నారు. లేని యెడల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అధికారులు మరియు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకునేలా ముందుకు వెళతానని హెచ్చరించారు.

## బీసీ బంధు చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్,విశాలభారతి:** కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నారని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల లబ్ధి దారులకు మంత్రి మల్లారెడ్డి బీసీ బంధు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ డబిల్ పూర్ గ్రామానికి 9, గౌడవెల్లి గ్రామానికి 7, పూడూర్ గ్రామానికి 3, శ్రీరంగవరం గ్రామానికి 12 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు అందజేస్తున్న బీసీ బంధు కులవృత్తులకు జీవం పోసినట్లు అవుతుం



దని అన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ ఛైర్మన్ సత్యనారాయణ, జెడ్పీటీసీ శైలజ విజయానంద రెడ్డి, మేడ్చల్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు విజయానందారెడ్డి, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, మేడ్చల్ పీఏసీఎస్ ఛైర్మన్ రణదీప్ రెడ్డి, గౌడవెల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు గోమారం శ్రీనివాస్ రెడ్డి, పూడూరు సర్పంచ్ బాబు యాదవ్, గౌడవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, భాగ్య రెడ్డి, సింహాలు యాదవ్, వీగపతి, సదానంద్ గౌడ్, విఘ్నేశ్వర్ యాదవ్, శివ మలిగ పాల్గొన్నారు..

# ఆశాల ఉసురు ప్రభుత్వానికి తగులుతుంది

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి.**

**సైదపూర్,విశాలభారతి:** మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా కార్యకర్తల దీక్ష శిబిరాన్ని నేడు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి గారు సందర్శించి దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపి అనంతరం మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గత 13 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందింకపోవడం సిగ్గు చేటు అన్నారు. అశాల న్యాయమైన డిమాండ్లను 18 వేల ఫిక్స్డ్ వేతనం బేషారుతుగా ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని హెల్త్ కార్డ్ ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలని న్యాయమైన



డిమాండ్లతో సమ్మె చేస్తే ప్రభుత్వం పరిష్కారం దిశగా ఎందుకు ప్రయత్నం చేస్థలేదని ప్రశ్నించారు. అంతే కాకుండా అర్హులైన ఆశా కార్యకర్తలకు గృహ లక్ష్మీ దళిత బందు సంక్షేమ పథకాలను కేటాయించాలని డిమాండ్ చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్యం సహాయం కోసం కరోనా కష్ట కాలంలో వారి శ్రమని త్యాగన్ని మరచిపోవడం విచారకరం అన్నారు. మీరు అందరూ అధైర్యపడకంది అండగా ఉంటామని గవ్వ వంశీధర్ రెడ్డి బరోసనిచ్చారు. ఆయన వేంట ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు మొలుగురి హరికృష్ణ, గడిపే సుజిత్, కల్వల సంపత్, అజిత్, అఖిల్, బన్ని మదరబోయిన అజయ్, శివకుమార్, నీలం రవి శ్యామల పెరుమాండ్ల మానస పద్మ స్వప్న రాజేశ్వరి స్వరూప లక్ష్మి సుజాత తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి కేరాఫ్ భారతి నగర్

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రూ.18 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరువిశాలభారతి :** భారతీ నగర్ డివిజన్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం భారతీయ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 18 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వర్షపు నీటి కాలువలు, ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్ చెరు, రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్ల పరిధిలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ టెక్నికల్ ఆపరేటర్ల కు సంఘీభావం తెలియజేసిన సర్పంచ్ సురేందర్

**మేడ్చల్ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత తొమ్మిది రోజులుగా 1619 ఈ పంచాయతీ టెక్నికల్ ఆపరేటర్లు సమ్మె నిర్వహిస్తున్నారని శనివారం నాడు మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ముందు మేడ్చల్ జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలకు చెందిన ఈ పంచాయతీ టెక్నికల్ ఆపరేటర్లకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సమ్మె నిర్వహిస్తున్నారని. ఈ సమ్మెకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధికార ప్రతినిధి జి.సురేందర్ ముదిరాజ్ అన్నారు. అనంతరం సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పంచాయతీ టెక్నికల్ ఆపరేటర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలుపరచాలని, డిమాండ్ చేశారు. నెరవేర్చని యెడల వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ డిమాండ్లను నెరవేస్తామని వారికి హామీ ఇచ్చారు.



# వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**కౌన్సిలర్ లావణ్య హన్మంత్ రెడ్డి**

**మేడ్చల్ విశాలభారతి:** శరవేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వార్డులో అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వార్డు అభివృద్ధికి సహకరిస్తున్న ఛైర్మెన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ 9వ వార్డు కౌన్సిలర్ వంగేటి లావణ్య హన్మంత్ రెడ్డి. శనివారం వార్డు పరిధిలోని పలు సిసి రోడ్ల నిర్మాణానికి ఛైర్మన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మేడ్చల్ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ రెడ్డి, నాయకులు హన్మంత్ రెడ్డి, రాజీ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు..



# హోంమంత్రి మహమూద్ అలీని సన్మానించిన సయ్యద్ ఖలీల్

**విశాలభారతి,అమనగల్లు:** తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీని బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు సయ్యద్ ఖలీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారము కడ్తాల్ పట్టణ కేంద్రానికి విచ్చేసిన హోంమంత్రి మహమ్మద్ అలీని సయ్యద్ ఖలీల్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. హోంమంత్రి మహమ్మద్ అలీ నాయకత్వం లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు



# బాలాజీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మర్రి

**అల్వాల్, విశాలభారతి:** అల్వాల్ లోని బాలాజీ వెంకటేశ్వర స్వామిని మర్రి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియా మాట్లాడుతూ ..నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవెయ్యడం ఖాయం ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఢిల్లీపరమేష్,వి యన్ రాజు, కన్నాగౌడ్, చంద్రశేఖర్,పులిరాజు,వీరయ్య, పరుశారాంరెడ్డి, దేవేందర్ రెడ్డి, పాల్గొన్నారు

# సంచార జాతుల స్థితిగతులు మారాలె

**వెంటనే ఎంబిసి జాబితాలో చేర్చాలి.**
**మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు.**



**ముషీరాబాద్,విశాల భారతి:** సంచార జాతి పూసల కులస్తులు రాష్ట్రంలో అత్యంత వెనుకబడి ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు పేర్కొన్నారు. వారి స్థితిగతులు మారాలంటే ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో డిఎన్టిలో చేర్చడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. పూసల కులాన్ని రాష్ట్రం లో ఎంబీసీ, కేంద్రంలో డిఎన్టిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి విశారదన్ మహరాజ్, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మధుయాష్కి, జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై మద్దతు తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల పైగా పూసల కులస్తులు ఉన్నారని నేటి కూడా వారు వెనుకబడిపోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు. ఊరూరా తిరిగే పురుషుల పరిస్థితి సామాజికంగా విద్యాపరంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుక పడ్డారని వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వాలపైన ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూసల కులాన్ని గుర్తించి తక్షణమే ఎంబిసీలో చేర్చాలని, అలానే కేంద్ర ప్రభుత్వం డిఎన్టిలో చేర్చాలని డిమాండ్ చేశారు. పూసల కులస్తుల అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే అన్ని పార్టీలు పూసల కులానికి ఎమ్మెల్యే ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుకు మద్దతుగా సంతకాల సేకరణ

- **అన్ని యూనివర్సిటీ లో దశల వారిగా సంతకాలు సేకరణ**
- **చంద్రబాబు నాయుడు అక్రమ రిమాండ్ బాధాకరం,కక్ష సాదింపు తగవు..**
- **ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్,**
- **గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్**
- **బీసీ నేత డా.మాండ్ల రవి**
- **ఫాథర్ ఆఫ్ హైదరాబాద్ ఐటీ సీబీన్**
- **నూతన హైదరాబాద్ రూపశిల్పి CBN తలారి.శ్రీనివాసరావు**




**సికింద్రాబాద్,విశాలభారతి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు రిమాండ్ ను నిరసిస్తూ ఓయూలో శనివారం ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట సంతకాల సేకరణ కార్యక్రమన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంను చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఓయూ పరిశోధన విద్యార్థి (పీహెచ్డీ),తలారి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిధులు గా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్, గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, టీఎస్ జేఏసి అధికార ప్రతినిధి డా.మండ్ల .రవిలు సంతకాల సేకరణ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తను అవినీతి పరుడై బెయిల్ సీఎం గా ఉన్న జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగన్ని ప్రజాస్వామ్యన్ని ధిక్కరిస్తు చంద్రబాబు నాయుడు కు అవినీతి ఆరోపణల పేరుతో రిమాండ్ కు పక్కకు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను తన రాజ్యాంగ వ్యవస్థ ను నిర్వీర్యం చేస్తు తన అధికారగణం తో A 37 నిందితుడు గా ఉన్న చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం అన్నారు.చంద్రబాబు పై దుష్ ప్రచారం ప్రజలు నమ్మరు అన్నారు.ఎస్సి వర్గికరణ చేసి మాదిగలను కాపాడుకున్న నేత బాబు అన్నారు. ప్రజలు మేధావులు గమనిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి వ్యక్తులకు వత్తాసు పలుకుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు నిర్వీర్యం చేస్తున్న వారికి ప్రజలు బుద్దిచెప్పడం తథ్యం అన్నారు.రాజకీయ నేతలు ఎన్నికల సమయంలోనే పార్టీలు అని అధికారంలోకి వచ్చిన వారు తమ పాలన లో సమానంగా చూడాల్సిన బాధ్యత ఉందని,రాజ్యాంగం విలువలు కలరాసే నేతలను వారిని రాజకీయలకు భవిష్యత్తులో దూరంగా ఉంచాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయనికి బాటలు వేసిందని దానికి ఎస్సి ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అండగా ఉంటామని అన్నారు.

అభిమాన సంఘం అధ్యక్షుడు తలారి. శ్రీనివాసరావు హైదరాబాద్ అన్ని ఐటీ జోన్స్ మరియు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ ల్లో సీబీఎన్ మద్దతుగా సంతకాలు చేపట్టి, ఈ మెయిల్స్ ద్వారా రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని మెయిల్స్ పంపనునట్లు చెప్పారు. ఫాదర్ ఆఫ్ హైదరాబాద్, గా నూతన హైదరాబాద్ కు బాటలు వేసిన రూపశిల్పి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా అయిన అరెస్ట్ నిరసనగా నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. యం ఎస్ ఎఫ్ ఓయూ అధ్యక్షుడు, రాష్ట్ర నేత కొమ్ము శేఖర్ మాదిగ,ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ వినోద్, రవి కిరణ్,మహేష్,అనిల్, మహేందర్,వెంకటేష్, ప్రేమ్ కుమార్ ,మధు, సతీష్, దుర్గం వెంకన్న,స్వరూప్, విక్రమ్,రాజు,రాము,పిజి, పీహెచ్డీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పూసల కులాన్ని ఎంబీసీ లో చేర్చాలి

**కేంద్రంలో డిఎన్టి లో చేర్చాలి**

తెలంగాణ రాష్ట్ర పూసల యువజన సంఘం సికింద్రాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కొండేటి కృష్ణ రాయులు.

హైదరాబాద్,విశాల భారతి: పూసల కులాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తక్షణమే ఎంబిసీలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర పూసల యువజన సంఘం సికింద్రాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కొండేటి కృష్ణ రాయులు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో పూసల కులాన్ని రాష్ట్రంలో ఎంబిసిలో, కేంద్రంలో డిఎన్టిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ పూసల గోస నిరసన చేపట్టారు. దీక్షలో కూర్చున్న కొండేటి కృష్ణరాయులు మాట్లాడుతూ సంచార జాతి అయినా పూసల కులస్తులు రాష్ట్రంలో అత్యంత వెనుకబడి ఉన్నారని, జనాభా తక్కువ ఉన్న మా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే సామాజిక విద్య ఆర్థిక రాజకీయంగా వెనకబడిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పూసల కులస్తుల పిల్లల భవిష్యత్తు అభ్యున్నతికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సంచార జాతుల్లో ఒకటైన పూసల కులాన్ని కేంద్రంలో డిఎన్టి, రాష్ట్రంలో ఎంబిసి లో చేర్చాలని డిమాండ్ చేశారు. అలానే రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు పూసల కులానికి ఎమ్మెల్యే ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంశీ, పవన్, అక్షయ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళలకు పుట్టినిల్లు బేడ బుడగ జంగాలు..

**అలాంటి వారిని ఆర్థికంగా ఆదుకోవాలి**

**బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్నేం..**



**ముషీరాబాద్,విశాల భారతి:** కళలకు పుట్టినిల్లు బేడ బుడగ జంగాలని అలాంటివారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్నేం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరికి కళాకారుల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుడగ జంగాలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయంగా తగు ప్రాధాన్యత కోసం 23 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నామని తెలిపారు. బేడ బుడగ జంగాలకు ఆర్థికపరంగా ఆదుకోవడానికి ఐదువేల కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జీవన భృతి కోసం దళిత బంధు అందించాలని కోరారు. బుడగ జంగాలకు ఇల్లు లేక ఉన్నారని వారికి ఇండ్లు అందించి, మూడు ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పోరాట సమితి ప్రతినిధులు గగనం మంతప్ప, శ్రీనివాసులు, నరసింహ, వీరప్ప, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల పరిధిలోని శామీర్ పేట్ గ్రామస్తులకు బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా పదిమందికి బీసీ బందు లక్ష రూపాయలు చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల అధ్యక్షుడు విలాసాగరం సుదర్శన్ సోను బాయ్ వార్డు మెంబర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.